# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 31 మార్చి, 2026 | పేజీలు :06


## యువత మత్తుకు బానిస కావొద్దు : కలెక్టర్



వివరాలు మెయిన్‌లో...

## ఏప్రిల్ 1 నుండి 10 వరకు ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం

### సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పోరాటాల సిపిఐ పార్టీ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 10 వరకు ఇంటింటికిసిపిఐ పార్టీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జెనిగల అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కొరకు రాజీ లేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీయేనని అన్నారు. తెలంగాణలో ఇంటింటికి సిపిఐలో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ వస్తున్నారని కావున పార్టీ శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు, కార్మికులు, ఉద్యోగస్తులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతు ప్రకటించి ఆర్థిక చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి, పార్టీ మండల నాయకులు కందుకూరి మల్లేశం, మడికంటి సోమన్న, దామెర అబ్బయ్య, ముప్పిడి ఎల్లయ్య, గుండ్ల మురళి, లక్ష్మి నరసయ్య, పండుగ మల్లేష్, తుడి శ్రీనివాస్, తోడి బిక్షపతి, తూడి రేణుబాయి, పసుల దానియేల్, నాగేష్, సాదం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు



### జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ఏటూరునాగారం ఇన్‌చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి...గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్వీకరించారు. ప్రజావాణి...గిరివాణి దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01, ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికపుపడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపులలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్‌పిజి గ్యాస్, పెట్రోల్, డిజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండా అధికారులు తనికీలు చేపట్టాలని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొతర సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డిఎంహెచ్‌ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డిఈఓ సిద్దార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామసభలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లపై దాడులు.. ఆరుగురిపై కేసు



వివరాలు మెయిన్‌లో ...

## మంత్రులను కలిసిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, వాకాటి శ్రీహరిలను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పలు ముఖ్య అంశాలను మంత్రులతో చర్చించినట్లు సమాచారం. అలాగే పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రులను కోరినట్లు తెలిసింది. మంత్రులు సానుకూలంగా స్పందించి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపినట్లు సమాచారం.

## మాజీ సర్పంచ్‌లు అరెస్టు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు అర్థరాత్రి సమయంలో ముందస్తుగా అరెస్టు చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది. పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం నిర్వహించనున్న ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా అడ్డుకునేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన బిల్లులను కోరుకోవడం తప్పేమి కాదని, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాడుతున్నామని పేర్కొన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రభుత్వ హేయమని చర్యగా వారు అభివర్ణించారు. ఇలాంటి అరెస్టులు ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని, వెంటనే తమకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ ఘటనపై మండలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి

## 37 ఏళ్ల విద్యా సేవలకు ముగింపు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కనకం పున్నం చందర్ 37 సంవత్సరాల పాటు విద్యారంగంలో విశిష్ట సేవలందించి సోమవారం చంద్రుగొండ గ్రామంలోని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(బయో సైన్స్) హోదా నుండి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ నెక్కొండ మాజీ పిఏసిఎస్ ఛైర్మెన్ మారం రాము అభినందనలు తెలిపారు. పూర్ణచందర్ తన ఉపాధ్యాయ జీవితం అంతా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసి మంచి గురువుగా పేరు సంపాదించారని కొనియాడారు. విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా వారికి మంచి విలువలు నేర్పడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. పూర్ణచందర్ సేవలు విద్యారంగానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పదవి విరమణ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా పూర్ణచందర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## ఆశా వర్కర్లకు మద్దతుగా బిఆర్ఎస్

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 15 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడాన్ని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దారు పవన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కట్కూరి నరేందర్ రెడ్డి, కారింగుల సురేష్ గౌడ్, మాజీ ఉప సర్పచ్ , ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పసరలో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు డీఎస్పీ కిషోర్ సూచనలతో సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది పసర లోని ఎస్ ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటి కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణల బృందం సహకారంతో ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు వాహన యజమానులు యువత వృద్ధులు గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు నిర్వహంచిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు శస్త్ర చికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ పసర సిఐ దయాకర్ ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్ సి ఐ దయాకర్ ఎస్ ఐలు తాజుద్దీన్ కమలాకర్ జగదీష్ పసర నార్లాపూర్ తాడ్వాయి పిఎస్ఐలు ఆంజనేయులు సతీష్ శరత్ సిబ్బంది స్థానిక ఉప సర్పంచ్ వైద్యులు కల్పన శ్రీజ వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది డ్రైవర్‌లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో రైతు -కూలీల సమస్యలపై చర్చలు వేగవంతం

ఏఐకెఎంఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు సన్నాహాలు

**ప్రజాపక్షం/గూడూరు;**రైతాంగ సమస్యల పరిష్కారానికి వేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండ కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జాతీయ కార్యవర్గం ప్రచురించిన కరపత్రాలు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 4 5 తేదీల్లోగుంటూరులో జరగనున్న జాతీయ జనరల్ కైన్సిల్ సమావేశాలు దేశావ్యాప్తంగా రైతు కూలీల సమస్యలపై కీలక నిర్ణయాలకు వేదిక కానున్నాయని తెలిపారు.వ్యవసాయ రంగం ఎదుర్కోంటున్న సంక్షోభ పరిస్థితులు రైతులకు గిట్టుబాటు ధర కూలీల జీవన సమస్యలు వంటి అంశాలపై ఈసమావేశంలో విస్తృతంగా చర్చించు నున్నట్లు తెలిపారు. రైతాంగం ఎదుర్కోంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. పేద ప్రజలకు భూమి జీవన భద్రత కనీస అవసరాలు అందుబాటులో తేవని పేర్కోన్నారు.రైతులు వ్యవసాయ కూలీలు పీడిత వర్గాలు ఐక్యంగా పోరాడితేనే తమ హక్కులు సాధించగలరని అన్నారు. దేశ చరిత్రలో జరిగిన రైతాంగ పోరాటాలు ప్రజలకు స్పూర్తినిస్తూనే ఉన్నాయని అదే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు.దున్నేవారికే భూమి అనే లక్ష్యంతో వ్యవసాయ రంగంలో మార్పు తీసుకురావాలంటే సమగ్ర ఉద్యమం అవసరమని పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకలు జోగ రణధీర్ సాంబరాజు పడిగే శ్రీను భూక్య వాగ్య మధు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు బయలు దేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గూడూరు;** దళితుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించున్న నిరాహార దీక్షలో పాల్గోనేందుకు గూడూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాహనాల కాన్వాయ్‌కు జెండా ఊపి శ్రీకారం చుట్టిన ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ ఎల్లయ్య ఉద్యమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కట్టుబడి పనిచేచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ దళితరత్న కేదాసి మోహన్ ఈదేశాల మేరకు నిరాహార దీక్షకు ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో బయలుదేరడం జరిగింది. నాయకలు కార్యకర్తలు ఐక్యంగా క్రమశిక్షణలో పాల్గోనడం జరిగింది. ఈకార్యక్రమంలో నాయకలు బోడ సూరయ్య బాబు శ్రీనువాస్ సాంబయ్య మహేష్ రవి వర్మ సాయిరాం సాయి తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానం

టియుసిఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మాణం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మేడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి అమలుకు పూనుకుందన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవిన పెట్టి లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు. 2020లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్‌లను రూపొందించి, ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌లను తేవడాన్ని దేశ వ్యాప్తంగా కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు తీవ్ర నష్టదాయకమన్నారు. నాలుగు లేబర్ ఓడ్‌లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును లేకుండా చేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏరియా అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, కార్యదర్శి ఎండి.షరీఫ్, నాయకులు అర్వపల్లి వెంకన్న, మురళి, సోమనర్సయ్య, యాకయ్య, వెంకన్న, యాకమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 34, ఇంజనీరింగ్ 13, రెవెన్యూ 15, హెల్త్, శానిటేషన్ 2, నీటి సరఫరా 6, మొత్తం 70. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాలరావు, సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, ఎఇలు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ తైబజార్ వేలం పాట

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం నాడు తైబజార్ వేలం పాట ఇంచార్జ్ ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గ్రామ పంచాయతీ తైబజార్ వేలం పాటలో తాటి సాంబశివరావు 2 లక్షల 15 వేల రూపాయల పాడి తైబజార్ దక్కించుకోవడం జరిగింది అనంతరం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మమత ఆధ్వర్యంలో సాంబశివరావు కి శాల్వా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా జోగ నాయక్ ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ కార్యదర్శి రబ్బాని వార్డు సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .

## సంధ్యారెడ్డికి కాకతీయ వాకర్స్ సంఘం ఘన సన్మానం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పసర గ్రామానికి చెందిన రెడ్డి సంధ్యారెడ్డికి కాకతీయ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో జరిగిన కార్యక్రమంలో శివంగి ఆత్మీయ పురస్కారం అందుకున్న సందర్భంగా సంఘం సభ్యులు ఆమెను అభినందించారు సోమవారం ఉదయం నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో సంఘం సభ్యులు రెడ్డి సంధ్యారెడ్డి ని శాలువాతో కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు ఆమె సమాజ సేవా కార్యక్రమాలు మహిళల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు ముందుకు రావడానికి రెడ్డి సంధ్యారెడ్డి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ పాపిరెడ్డి డా కుమారస్వామి ఏనుగు రవీందర్ రెడ్డి పాపన చంద్రం లకావత్ చందులాల్ హీరు నాయక్ బొమ్మగాని శ్రీనివాస్ కర్ర సాంబశివరెడ్డి సాంబయ్య రమేష్ కుంట సురేష్ బ్రహ్మం రాంబాబు గణేష్ నాగేశ్వర్ రావు బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## తీగలవేణిలో మెగా వైద్య శిబిరం

132 మందికీ ఉచిత చికిత్స

**ప్రజాపక్షం/గూడూరు;** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా స్పెషాలిటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవిరాథోడ్ ఆదేశాలతో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు ఉపసర్పంచ్ జాటోత్ శోభ రిబ్బర్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నిపుణులైన వైద్యలను చేరువ తో ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ మంచి చర్య అని పేర్కోన్నారు.తీగలవేణి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ రాంబాబు కు ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ అందరికీ ప్రత్యేకంగా గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలుతెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రాంబాబు అధ్వర్యంలో జరిగిన ఈశిబిరంలో జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ స్త్రీ రోగాలు కంటి దంత శిశు వైద్య విభాగాలకు చెందిన డాక్టర్ లు పాల్గోన్నారు. వైద్య శిబిరంలో మొత్తం 132 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచింతంగా అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పూజిత అప్రోవ జనరల్ మెడిసన్ డాక్టర్ కార్తీక్ స్త్రీరోగ నిపుణులు డాక్టర్ శ్రీవల్లి శిశువైద్యుడు డాక్టర్ రాజుకుమార్ దంత వైద్యుడు డాక్టర్ ఓం ప్రకాశ్ ఆర్థోపెడిక్ హెల్త్ ఎబ్యుకేటర్ కెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**సిఎం ఇచ్చిన హామీ మేరకు పదివేల రూపాయలు ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**




**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000లు చెల్లించాలనీ. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించాలి. పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేశారు.ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నెలకు రూ.10,000ల వేతనం ఇస్తానని హామీనిచ్చి నేటికి 2 సంవత్సరాలు దాటినా అమలుకు నోచుకోలేదనీ ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10,000ల వేతనం అమలు కోసం బడ్జెట్ను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500 లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ను అన్ని పాఠశాలలకు ఉచితంగా ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. కోడి గుడ్ల బిల్లు, గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారనీ దీంతో కార్మికులు అప్పులపాలౌతున్నారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పైగా బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారనీ. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా సాధ్యమవుతుంది, కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ లో ఉన్న గుడ్లు, వేతనాల, పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీల బిల్లులను విడుదల చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.వారానికి 3 కోడి గుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లే సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలనీ, గుడ్లకు అదనం బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్సి సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయా లని ఆయన డిమాండ్ చేశారు. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలి. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని కోరారు.ఈ ధర్నాలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సిఐటియు నాయకులు కోడిపాక శాంతమ్మ, పి సమ్మక్క, చిర్రదీప, బుర్ర రజిత, తీగల శ్రీలత, బుర్ర ఉమ, మేకల రాధా, వడ్లూరి విజయ, పి రాధిక, సిహెచ్ నిర్మల, గూడూరు సమ్మక్క, ముల్కనూరు భాగ్య,వడ్లూరి రమ, ఓదెల సంధ్య, పోలేపాక రజిత, భారత, లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ యాకూబ్ హుస్సేన్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ యాకూబ్ హుస్సేన్ గత 42 ఏళ్లుగా ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించారని, ఓపికతో పనిచేస్తే జీవితంలో రాణిస్తారని, బాధ్యతతో పనిచేస్తే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఐ జానకీరాంరెడ్డి, ఎస్ఐలు పవన్కుమార్, సృజన్కుమార్, సిబ్బంది, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి పరీక్ష శిబిరం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో గణపతి హాస్పిటల్ సహకారంతో కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 50 మంది ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా 20 మంది లబ్దిదారులకు కళ్లద్దాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకీ రాంరెడ్డి, ఎస్ఐలు పవన్ కుమార్, సృజన్కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివో బిల్డింగ్కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో సోమవారం వివో బిల్డింగ్కు సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలత శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, వారు బాగుపడితేనే గ్రామం బాగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చల్ల కమలాకర్, వార్డు మెంబర్లు ప్రదీప్, సందప్, నరేష్, శ్రీనివాస్, రేణుక, మధుసూధన్, కమల, కల్పన, వివో సంఘ అధ్యక్షులు, గ్రామ కార్యదర్శి భాగ్యరాజ్, మహిళా సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7న బిఎన్ఆర్కెఎస్ మహాసభ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఏప్రిల్ 7న జరిగే బిఎన్ఆర్కెఎస్ మహాసభను జయప్రదం చేయాలని బిఎన్ఆర్కెఎస్ జిల్లా కన్వీనర్ తుడి అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రన్న పిలుపుమేరకు ఏప్రిల్ 7న జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ అంజయ్య వాల్పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా మన సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలన్నారు. 55 సంవత్సరాలు నిండి ప్రతి కార్మికునికి రూ.5వేల పెన్షన్తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదే మంచి అవకాశమని కావున జనగామలోని సూర్యపేట రోడ్డులోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో జరిగే మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నిర్మల సత్యం, నాయకులు ,సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి , తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుక తరలింపు..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని అకేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది.ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టె ప్రయత్నంలో ఆఫీసర్లు అనుమతి పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఇసుకను సీజ్ చేస్తున్నారు.సీజ్ చేసిన ఇసుకను తహసీల్దారు కార్యలయంలో డంప్ చేసి అధికారుల సమక్షంలో వేలం పాట నిర్వహిస్తారు.ఈ క్రమంలో సోమవారం తహసీల్దారు ఆఫీసు నుండి ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్న పోటోలు వాట్సప్ గ్రూపుల్లో చెక్కర్లు కొట్టాయి.దీనిపై తహసీల్దారు రమేష్ బాబును వివరణ కోరగా మండంలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అయితే వీటి నిర్మాణాలకు అకేరు వాగు నుండి ప్రస్తుతం ఎలాంటి పర్మిషన్లు ఇవ్వడం లేదన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంకు కాల పరిమితి ఒక్క రోజు మత్రమే ఉండడంతో 120క్యూబిక్ మీటర్ల ఇసుకకు ఏఈ పర్మిషన్ కోరగా ఆఫీసులోని సీజ్ చేసిన డంప్ నుంచి 6 ట్రాక్టర్ల ఇసుకను ప్రభుత్వ పనులకు పర్మిషన్ ఇచ్చినట్లు తహసీల్దారు వివరణ ఇచ్చారు.

## పాడి కౌశిక్ రెడ్డిని అసెంబ్లీ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అసెంబ్లీ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అండర్ పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆద్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించి, కౌశిక్రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే పాడి కౌశిక్రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్రెడ్డి, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మహేందర్ రెడ్డి, పోకల శివకుమార్, బుచ్చయ్య, కొమురవెల్లి దేవస్థాన కమిటి సభ్యుడు రవి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ యాదవ్ , నాయకులు ఇబ్రహీం పాష, సిద్దేశ్, రమేష్, బాషు మియా, రవి, సర్పంచ్లు వీరస్వామి, అబ్రహం, అశోక్, రాజశేఖర్, ఈర్య నాయక్, క్రాంతి, శ్రీనివాసరెడ్డి, చంద్రారెడ్డి, మోతిలాల్, రాంచందర్, రవీందర్, మల్లేష్, పృథ్వీ, ఈశ్వరయ్య, ప్రకాష్ రెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిఇ క్యాంపస్ డైరెక్టర్ తాళ్ల చైతన్యకు డాక్టరేట్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాజీపేటలోని తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (టిపిసిఇ) క్యాంపస్లో తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ చైతన్య బి కి పీహెచ్ డి ప్రదానం చేసినట్లు చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు.సోమవారం ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ తాళ్ల మల్లేశం, తాళ్ల చైతన్య బి తన పిహెచ్.డి థీసిస్ను కేఎల్ఈఎఫ్ విజయవాడకు సమర్పించారని తెలియ చేశారు. ఐసోక్సజోల్, థయాజోల్, థయాడియాజోల్, ఐసాటిన్, బెంజిమిడ్జజోల్ డెరివేటివ్ల సంశ్లేషణ, జీవసంబంధ స్క్రీనింగ్ అనే శీర్షికతో ఉన్న ఈ థీసిస్పై, కేఎల్ విశ్వవిద్యాలయం, రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎ. వెంకటేశ్వరరావు, కిట్స్ వరంగల్ రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకరచారి ల సంయుక్త పర్యవేక్షణలో పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు.ఆమె డాక్టరేట్ పరిశోధన ఔషధ రసాయన శాస్త్ర రంగంలోని క్యాన్సర్ నిరోధక ఉత్పన్నాలపై కేంద్రీకరించబడింది. తన పరిశోధన సమయంలో, చైతన్య సై ఇండెక్స్, స్కోపస్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జర్నల్స్లో నాలుగు పరిశోధన పత్రాలను, జాతీయ స్థాయిలో నాలుగు కాన్ఫరెన్స్ పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల మల్లేశం చైతన్యను అభినందిస్తూ, ఈ ఘనతతో వారి కుటుంబంలో ఇప్పుడు మూడు డాక్టరేట్లు అయ్యాయని, వారి ఇద్దరు కుమారులు డాక్టర్ తాళ్ల వంశీ, డాక్టర్ తాళ్ల వరుణ్లు డాక్టరేట్లు పొందారని, ఇప్పుడు వారి కోడలు కూడా అత్యున్నత పట్టా సాధించారని పేర్కొంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఆర్ వేలు, డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, డాక్టర్ తాళ్ల వరుణ్వైష్ణవి, సిబ్బంది మరియు విద్యార్థులు పిహెచ్.డి సాధించిన డాక్టర్ బి చైతన్య కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## గత సంవత్సరం కంటే అధికంగా తై బజార్ వేలం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో 202627 సంవత్సరానికి సంబందించి తై బజార్ వేలాన్ని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ఆధ్యక్షతన మండల పంచాయితీ అధికారి వీరస్వామి పర్యవేక్షణలో సోమవారం నిర్వహించారు.ఈ వేలం పాటను 4లక్షల 75 వేలకు గడ్డం నగేష్ దక్కించుకున్నారు.షాపింగ్ కాంప్లెక్స్ వేలంలో 23 ఒచినంబరు రూంకు సంబందించి 7100,24 రూం నంబరుకు సంబంది 11500 గొంద్రాల రాజు దక్కించుకోగా 25 నంబరుకు సంబందించి మ్యాం అరుణ 14000 ,26 నంబరుగల రూం 14500 లకు పోతుగంటి నాగరాజు,27 నంబరు గల రూం భూషనబోయిన శ్రీకాంత్ 9000 రూపాయలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో, పంచాయితీ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం తై బజార్ వేలం 320000 వేలకు వేలం కాగా ఈ సంవత్సరం 1 లక్షా 65 వేలు అధికంగా వేలం జరిగిందని అన్నారు.1 నుండి 25 నంబరు గల రూంలకు వేలం జరగక పోగా ఈ నెల 27 న బహిరంగా వేలం ఇర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,పంచాయితీ పంచాయితీ కార్యదర్శి కల్పన వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఇంద్రారెడ్డి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా పాకాల గ్రామానికి చెందిన ఎలపాటి ఇంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈయనతోపాటు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, తన వంతు బాధ్యత నెరవేరుస్తానని తెలిపారు. డీలర్ వృత్తిని సక్రమంగా నడిచేవిధంగా కొనసాగించేటట్టుగా చేస్తానన్నారు.

## వనమాల కుంటను మినీస్టేడియంగా అభివృద్ధి చేసుకుందాం: సర్పంచ్



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని వనమాల కుంటను బతుకమ్మ కుంటగా, మినీ స్టేడియంగా అభివృద్ధి చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద ఏ ర్పా టుచేసిన గ్రామ సభ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎంతో వైభవోపేతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు, మినీ స్టేడియంగా అభివృద్ధి చేసుకునేందుకు గ్రామ సభ ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు వివరించారు. అలాగే పారిశుధ్ధ్య పనులు, డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, గ్రామంలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు, అంగడిలో కనీస వసతులు, అదనపు కరెంట్ పోల్స్, ఇతర పనులను గ్రామ సభ దృష్టికి తెచ్చిన అంశాలను ప్రత్యేక దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో జీపీ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.

## జిపి సిబ్బందికి డ్రెస్ కోడ్

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామఅభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బందికి నాయొక్క నెలసరి వేతనం సైతం అందించడమేకాకుండా పాలనలో మార్పు కోసం గ్రామపంచాయితీ సిబ్బందికి నూతన డ్రెస్ కోడ్‌ను పాలక వర్గం ఆమోదంతో అమలు పరిచి సోమవారం నూతన డ్రెస్‌లను అందించిడం జరిగిందని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.ఈసంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామఅభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తూ అహర్నిషలు గ్రామశ్రేయస్సు కోసం కృషిచేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి నూతన డ్రెస్‌లను అందించడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,గ్రామపంచాయితీకార్యదర్శి సంపత్‌కుమార్,వార్డు సభ్యులు, చైతన్య, సునీల్,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల పరిశీలన

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో కొనసాగుతన్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను గ్రామసర్పంచ్ మరిజె అనితనర్సింగా రావు శుక్రవారం పరిశీలించారు.ఈసంధర్భంగా సర్పంచ్ ఉపాధిహామీ పనుల పురోగతిని సమీక్షించి కార్మికులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.పనులు నాణ్యతతో పాటు,వేసవి కాలం సంధర్భంగా సమయ పాలన పాటించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి అనీల్ కుమార్ ఎపిఓ విజయ,కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయ ముఖద్వార ప్రతిష్టాపన..

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయం దర్వాజా ప్రతిష్టపన పూజా కార్యక్రమం ఆచార్యలు అఖిల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి,రాతి దర్వాజ దాత పల్లబోయిన మహేందర్ దంపతులు గ్రామ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దేవాలయం ముఖ ద్వారా ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగాయని, పోచమ్మ తల్లి గ్రామానికి రక్షణగా ఉంటుందని,గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవాలయం నిర్మాణానికి దాతలు మరింతమంది ముందుకు వచ్చి భాగ్య సామ్యం కావాల్సిందిగా వారు కోరారు.గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు, హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియలో భాగంగా పాత కమిటీలను రద్దు చేసి, పారదర్శకంగా నూతన కమిటీలను ఎన్నుకునేందుకు నియమించబడిన అబ్జర్వర్లు కుందూర్ వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి, మదన్ గౌడ్, పి. సారంగపాణి గార్లతో కలిసి సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం, ఐనవోలు మండల నాయకులతో మ్యాంగో ఫార్మ్ స్టే రిసార్ట్, ఐనవోలులో స్థానిక శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలలో బిజీగా ఉన్న నేపథ్యంలో, వారి సూచనల మేరకు, వారికి పూర్తి సమాచారం అందించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ పటిష్టత కోసం ఐనవోలు మండల స్థాయి కమిటీలను పారదర్శకంగా, క్రియాశీలక కార్యకర్తలతో భర్తీ చేయడంపై అబ్సర్వర్లతో కలిసి లోతుగా చర్చించి ఆశావాహుళ నుండి మండల కమిటీకి 51 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు మరియు సీనియర్ నాయకులందరితో చర్చించి, అందరి ఏకాభిప్రాయంతోనే సమర్థవంతమైన కమిటీలను ఎన్నుకుంటున్నాము. ప్రజా సమస్యలపై పోరాడే వారికే ఈ కమిటీల్లో చోటు ఉంటుంది, అని స్పష్టం చేశారు. అబ్జర్వర్లుగా నియమితులైన కుందూర్ వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి, మదన్ గౌడ్, పి. సారంగపాణి పర్యవేక్షణలో కమిటీల ఎంపిక ప్రక్రియ అత్యంత సమన్వయంతో సాగుతోందని, నూతన కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించడమే కాకుండా, మహిళలకు 30 శాతం ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల స్థాయి కార్యవర్గాల్లో 35 సంవత్సరాల పైబడిన, పార్టీ సిద్ధాంతాల పట్ల అవగాహన ఉన్న వారికే ప్రాధాన్యతనిస్తున్నట్టు, మండల అధ్యక్షులు, సభ్యులుగా కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో చురుకైన పాత్ర పోషించిన వారినే ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న మండల అధ్యక్షులను నిబంధనల ప్రకారం మారుస్తూ, కొత్త రక్తాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, మండల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, అశోక్ ముఖర్జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి, మాజీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు, రంజిత్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడేల్లి నవీన్ కుమార్, మాజీ యూత్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోజి రెడ్డి, రావుల రమేష్, ముప్పు శ్రీను, అంబాల స్వామి, శనిగరపు వెంకటేష్, డాక్టర్ బుల్లెపోగు రమేష్, అంబాల రమేష్ , గోడిశాల అర్జున్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్స్ వినయ్ గౌడ్, అంబాల యువరాజ్, కోరే పున్నాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పట్టా భూమిలో అక్రమ సర్వే..



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా పట్టా భూమిలో అక్రమ సర్వే నిర్వహించడం కలకలం రేపింది.గ్రామానికి చెందిన బాధితుడు బొంత బిక్షపతి తండ్రి.కొమురయ్య తన స్వంత పట్టా సర్వే నెంబర్ (309/బి) 0.10 గుంటల భూమి గవిచర్ల శివారులో కలదు.తనకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా,తన అనుమతి లేకుండా కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ప్రవేశించి మండల సర్వేయర్ కాని వ్యక్తి తో సర్వే నిర్వహించారని ఆరోపించారు.ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో బాధితుడు బొంత బిక్షపతి మాట్లాడుతూ..నా స్వంత పట్టా భూమిలో నాకు తెలియకుండా సర్వే చేయడం చట్టవిరుద్ధమని భూమికి సంబంధించిన అన్ని రికార్డులు(పట్టాదారు పాస్ బుక్,పహాణీ) తన పేరిట స్పష్టంగా ఉన్నప్పటికీ, కొందరు కావాలనే నా హక్కులకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నారని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టా భూమిలో సర్వే చేయాలంటే యజమానికి నోటీసు ఇవ్వాలి,కానీ ఇక్కడ అవేవీ పాటించకుండా దొంగచాటుగా సర్వే నిర్వహించారని అన్నారు.ఈ అక్రమ సర్వేపై ఇప్పటికే అధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి,తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన వారి పై వారికి సహకరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరారు.ఇలాంటి అక్రమ చర్యల వల్ల గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని,అధికారులు వెంటనే విచారణ జరపాలని వేడుకున్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఇటీవలే మండల స్థాయి పదవులను రద్దు చేసి విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఇనగాల వెంకటరామ్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానించిన సందర్భంగా సోమవారం ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్లు పెద్ది వెంకటనారాయణ గౌడ్ అశోక్ ముఖర్జీ సమీక్షలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 20 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి కేటాయించినా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.అలాగే రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా తీసుకుని సమిష్టిగా కృషి చేస్తామని అబ్జర్వర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్పే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ సేవలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పని చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వరంగల్ వెస్ట్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత అన్నారు. హనుమకొండ న్యూశాయంపేట పరిధిలోని జిపిఎస్ పోచంపల్లిలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధికతో కలిసి ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత మాట్లాడారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు.అలాగే జిపిఎస్ హెచ్ ఉప్పలయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోనీ,శ్రీ విద్యా, పూజ శ్రీ సౌమ్యశ్రీ,త్రివేణి,పూర్ణిమ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ప్రారంభం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ ప్రక్రియ ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై సెలక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఈ ఎంపికల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సెలక్షన్లలో మొదటి రోజు సోమవారం ఏడు మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, మంగళవారం మరో ఏడు మండలాల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు.ఇన్‌చార్జ్ డివైఎస్ఓ శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు పారదర్శకంగా ఎంపికలు జరుగుతాయని చెప్పారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి హైదరాబాద్ హాకింపేటలో జరిగే రాష్ట్రస్థాయి సెలక్షన్స్ పంపుతామని చెప్పారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రత్యేక శిక్షణ, మెరుగైన వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక క్రీడాభిమానులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కోచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్,ఆపరేషన్ ముస్కాన్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** చదువుకునే పిల్లల్లో ఆనందాన్ని చూడొచ్చుని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరు పల్లి మండల ప్రాథమిక పాఠశాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు కమిషనర్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ సామాగ్రి, యూనిఫార్మ్స్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనేది పోలీసు, వివిధ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జరుగుతుందని ఆ యొక్క కార్యక్రమంలోనే భాగంగా స్కూలు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా స్కూల్లో చేర్పించాల్సిన అవకాశం ఉందని తెలిపారు. ఈ పిల్లలకు సరైన విద్య అందుటకు కు ప్రత్యేకమైన టీచర్స్ ను, యూనిఫాం, బుక్స్ బ్యాగులు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఇప్పించడం జరుగుతుందని ఇందుకుగాను నేను పోలీసు విభాగాన్ని ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాన్ని, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారిని అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ విషయంలో అందరం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు అడిషనల్ డీసీపీ ఎన్. రవి మాట్లాడుతూ ఇటుక బట్టీలో ఓనర్లు గాని ఇతరులు గాని ఎవరైనా పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లైతే జీవనల్ జస్టిస్ యాక్టివ్, ఇతర చట్టాల ప్రకారం శిక్ష పడుతుందని సూచించారు .ఈ యొక్క కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జే.శ్యాంసుందర్,ఎస్సై సుధాకర్ గుంటూరు పల్లి సర్పంచి శ్రీకాంత్, ఉపసర్పంచి దండ నరేష్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాల సముద్రంలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పాదాచారుల దాహార్తి తీర్చాలనే సంకల్పంతో ఉచిత త్రాగునీటి సౌకర్యం కల్పించినట్లు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిన్న శివ కుమార్ తెలిపారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో స్వచ్ఛందంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎండ తీవ్రత వల్ల బాటసారులు, ప్రయాణీకులు ఇబ్బందులకు గురికాకుండా దాహం తీర్చేందుకు ముందుకువచ్చిన వ్యాపారవేత్త సత్యనారాయణ రెడ్డి,చోల్లేటి శ్రీధర్, పాత్రికేయులు ఉళ్ళెంగుల మహేష్ లకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ చాలివేంద్రాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.ప్రొఫెసర్ మందపల్లి కిష్టయ్య,భూపతి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటను నియోజకవర్గ కేంద్రం చేసేవరకు పోరాటం

## మున్సిపల్ చైర్మెన్ లావణ్య నాగరాజు



**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేటను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో బారీ ర్యాలీ నిర్వహించారు. ముందుకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పార్టీ నాయకులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని 2009లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో రద్దయిన రామాయంపేటను ఇప్పుడు నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ రజనికుమారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య, మండల పార్టీ అద్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, సరాపు యాదగిరి, వెంకటేష్‌గౌడ్, అమరసేనారెడ్డిలు మాట్లాడుతూ కేంద్రం నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ముమ్మరం చేస్తున్న క్రమంలో గతంలో రద్దయిన రామాయంపేటను తిరిగి నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల సహకారంతో అభివృద్దిలో వెనుకబడిన రామాయంపేటకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సహకారం కూడా తీసుకుంటామని అవసరమైతే డిల్లీ వరకు వెళ్లయిన అసెంబ్లీ నియోజకవర్గం సాదించితీరుతామని దీమా వ్యక్తం చేశారు. గత పాలకులు రామాయంపేటకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు రవి, బైరం స్వప్నకుమార్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి, పట్టణ అద్యక్షులు చింతల స్వామి, నాయకులు దేమె యాదగిరి, రంగ రాజాకిషన్, వెంకుగారి శ్రీదర్‌రెడ్డి, చింతల స్వామి, ఫ్లోవెల్ కిష్టారెడ్డి, కుమార్‌సాగర్, విప్లవ్, గావు బాస్కర్, తొంటవాలి యాదగిరి, పిట్ల ప్రకాష్, కోనాపురం సిద్దరాములు, మాసాయిపేట మల్లేశం, డాకి స్వామి, మల్లన్నగారి నాగులు, తార్యానాయక్, తాహెర్, శివాయిపల్లి రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విలువైన జీవితం కోసం రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి




**ప్రజాపక్షం/గజ్వేల్:**రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ మురళి పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన సందర్భంగా గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. రోజురోజుకు చోటుచేసుకుంటున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. జీవితం ఎంతో విలువైనదని, బాధ్యతాయుత పౌరస్వాన్ని, స్థిరమైన నగర రవాణాను ప్రోత్సహించే విశ్వవిద్యాలయ పట్టుదలను గుర్తించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం, స్పీడ్ లిమిట్లు, పాదచారుల భద్రత, డ్రైవింగ్ నివారణ వంటి కీలక అంశాలపై వారికి అవగాహన పెంచారు. కాగా 300 మందికి పైగా విద్యార్థులు ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డైరెక్టర్ హర్ష పోల్సాని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతను సురక్షిత రోడ్డు ఉపయోగ దారులుగామార్చి ప్రమాదాలు లేని సమాజ నిర్మాణానికి దోహద పడనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డీన్స్ డాక్టర్ కొండా శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని మక్త వెంకటపూర్ గ్రామంలో కమ్యూనిటీ ఆవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను సోమవారం అల్లదుర్గం సీఐ రేణుక ఎస్ పోచయ్య సర్పంచ్ సంగమేశ్వర్ ప్రారంభించారు అనంతరం సిఐ రేణుక మాట్లాడుతూ జిల్లా ఎస్సీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారని తెలిపారు ఎక్కడైనా దొంగతనాలు జరిగితే సీసీ కెమెరాలు ఉంటే నేరస్తులను తక్షణమే గుర్తించి తదుపులోకి తీసుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ బస్టాండ్‌లో తరుచుగా జరుగుతున్న దొంగతనాలను నియంత్రించేందుకు వెంటనే సీసీ కెమోరాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కంట్రోలర్ లకావత్‌హరినాయక్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ బస్టాండ్‌లో పెరుగుతున్న రద్దిని దృష్టిలో పెట్టుకుని రవాణశాఖ ఆధ్వర్యంలో సీ సీ కెమోరాలను ఏర్పాటు దొంగతనాలను నియంత్రించేందదుకు స్థానిక ఎమ్యెల్యే బి సి రవాణ మంత్రి పొన్నం మ ప్రభాకర్ దృష్టి పెట్టాలని కొరారు. రెండు కోట్లతో ఆధునికరించిన బస్టాండ్‌లో పోలీస్ నియంత్ర గాని యంత్రాంగా నియంత్రణ సరిగా లేక పోవడంతో తరచుగగా దొంగతనాలు జరుగుతున్నయని ఆన్నారు. రెండు కోట్లు ఖర్చు పెట్టి పాతవాటికి పూత గంధం పెట్లుగా చేసినారు తప్ప కొత్తగా ఏమీ లేదని ప్రయానికులకు ఫ్యానుల్లు , సౌకర్యం సరిగా లేవని నూతనంగా కట్టిన మరుగు దొడ్లు ఎక్కడి ఆక్కడే ఊడిపోతున్నయని ఆరోపించారు. వర్షకాలం వస్తే బస్టాండ్‌లో వరదతో మళ్లి పాత కథ ముందుకు వస్తుందని ఎందుకు రెండు కోట్లు పెట్టి బస్టాండ్‌ను రిపెరు చేసినట్లుని నిలదీశారు. మరో రెండు కోట్లు పెడితె సిద్దిపేటలో తరహా కొద్దిపాటి ఎత్తులో నూతనంగా నిర్మిస్తే మరో 20 ఏళ్లు ప్రయానికులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ ఉండేదని సూచించారు. నాలుగు జిల్లాల సరిహద్దులో ఉన్న హుస్నాబాద్ బస్టాండ్‌కు ఇక్కడ నుండే వివిధ వ్యాపారాలు, ఉన్నత విద్యల కోసం హన్మకొండ , కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు కళాశాలలకు వెళ్లు విద్యార్థులకు సౌకర్యాంగా ఉంటుందని వాటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే సౌకర్యాలు కల్పించి సీసీ కెమోరాలు ఏర్పాటు చేయాలని ఆన్నారు. హుస్నాబాద్ పట్టణంలో కి చుట్టు ఉన్న దాదాపు 100 గ్రామాల ప్రజలు, రైతులకు వివిధ రకాల ఆవసరాలకు నిమిత్తం హుస్నాబాద్‌కు రాక పోకలు వీలు ఉంటుందని ఆన్నారు. రాత్రి వేళల్లో దూర ప్రాంతాలను వెళ్లు ప్రజలకు బస్సులు సౌకర్యం లేకుంటే ఇక్కడ పడుకునే ఏలాంటి లాడ్జిలు లేనందున బస్టాండ్ ప్రాంగణం లో వసతి కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడును మల్లికార్జున్‌రెడ్డి కొరారు. ఈ కార్యక్రమంలో యాసశ్రీనివాస్, బోజ్జహరీశ్, కందుకూరి సతీష్‌లు పాల్గోన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎస్ సర్వే



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** ప్రాథమిక ఉన్నత పాఠశాల కమలాపూర్ లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ సర్వే2026 పరిశీలకులు డైట్ ప్రిన్సిపాల్ రాధాకిషన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్సిర్టీ ఆధ్వర్యంలో పరక్ సంస్థ దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి నిర్వహిస్తున్నారని రాధాకిషన్ తెలియజేశారు. మన మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 10 పాఠశాలలలోఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే విద్యార్థులకు సహాయ పడుతుందని, తద్వారా విద్యాబోధనలో రావాల్సిన మార్పులను విశ్లేషించవచ్చని అన్నారు. ఈ సర్వేని డైట్ విద్యార్థుల ద్వారా ట్యాబ్ సహాయంతో ఎఫ్ఎల్ఎస్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఫీల్డ్ ఇన్వేస్టీగేటర్ పరీక్షిస్తున్న తీరు గమనించారు. సర్వేను క్రమబద్దంగా నిర్వహిస్తున తీరును అభినందించారు.

# రూ. 4.15 లక్షలకు తైబజార్ వేలం...

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంధ్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన తైబజార్ వేలంపాటలో గట్టిపోటీ నెలకొంది. చివరకు రూ. 4.15 లక్షలకు అత్యధిక బిడ్‌తో వంజరి శ్యాం నిర్వహణ హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, కార్యదర్శి రమాదేవి, ఎంపీఓ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 10 ఫోన్లు, బాధితులకు అప్పగించిన పోలీసులు




**ప్రజాపక్షం/పాపన్నపేట:**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న 10 ఫోన్లో ను బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు వివిధ ప్రాంతాలలో 485 ఫోన్లు పోగొట్టుకోగా, ఇప్పటికీ 92/44 శాతం 449 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని..సంబధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌లతో కలసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందచేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించదిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజల నుండి మొత్తం 200 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ. ఏఓ రాజ్‌కుమార్., జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాసాల గ్రామంలో కన్నుల పండుగ, కామ రతీ కళ్యాణం

**ప్రజాపక్షం /హత్నూర:** కాసాల గ్రామంలో కన్నుల పండుగ బీరప్ప జాతర ఘనంగా జరిగింది. బీరప్ప కామ రతి కళ్యాణం అతి వైభవంగా కొనసాగితుంది. ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరప్ప కామ రతి కళ్యాణ వేడుక కన్నుల పండుగగా జరిగింది. స్వామ అమ్మవార్ల కళ్యాణం వైభోవోతంగా నిర్వహించారు. కళ్యాణాన్ని చూడటానికి గ్రామ పెద్దలు, యువకులు ,పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గొల్లపల్లి డ్వాక్రా గ్రూప్ మహిళలకు విద్యపై అవగాహన



**ప్రజాపక్షం /కొండాపూర్:**మండల పరిధిలోని గొల్లపల్లి డ్వాక్రా గూపు మహిళలకు విద్యపై అవగాహన కల్పిస్తూ వారికి చదువు నేర్పించి ఉల్లాస్ పరీక్ష ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు విద్యను అభ్యసించడం ద్వారా విద్యా చైతన్యంతో పాటు తమ జీవితాలను అభివృద్ధి చేసుకొవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీసీ మంజుల వినోఏ ప్రభావతి అంగన్వాడీ టీచర్ అరుణ పాల్గొని మహిళలకు మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉత్సాహంగా పరీక్షా రాసి తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ డ్వాక్రా మహిళలు పలుగుట్ట పద్మమ్మతో పాట తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు రుణాలు అందించాం

సొసైటీ పర్సన్ ఇంచార్జ్ రాజ్ కిరణ్



**ప్రజాపక్షం/కొడిపల్లి:**లాభాల బాటలో మహమ్మద్ నగర్ సొసైటీ నడుస్తుందని రైతులకు అన్ని విధాలుగా ఉంటూ కష్టమర్లకు భరోసా కల్పిస్తున్నామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సాపూర్ క్లస్టర్ ఆఫీసర్ మహమ్మద్ నగర్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ రాజ్ కిరణ్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు వద్ద గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహమ్మద్ నగర్ సొసైటీలో సొసైటీ క్లస్టర్ ఆఫీసర్ మహమ్మద్ నగర్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ రాజ్ కిరణ్ అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ మహాజన సభకు ముఖ్యఅతిథిగా తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 202526 సంబంధించిన సొసైటీ ద్వారా జరిగిన లావాదేవీలను సభకు వివరించారు. సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ రాజ్ కిరణ్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అర్హులైన రైతులకు రుణాలు అందించమన్నారు. రబీ, సీజన్లో మండల వ్యాప్తంగా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 97 వేల 492 బస్తాలు అలాగే ఖరీఫ్ సీజన్లో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3లక్షల నలభై మూడువేల70 బస్తాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అలాగే సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సొసైటీ ద్వారా రైతులకు అందుబాటులో నూతనంగా డ్రోన్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అవసరం ఉన్న రైతులు సొసైటీ ని సంప్రదించి డ్రోన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వచ్చే రబీ సీజన్లో సంఘం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మొత్తంగా ప్రస్తుతం సొసైటీ మూడు కోట్లకు లాభాలలో నడుస్తుందని అన్నారు. అనంతరం తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు వాతావరణం దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. వరి కోత సమయంలో తార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో దుర్గా గౌడ్ సిబ్బంది సుధాకర్, విష్ణు, అనిల్ కిషన్ సర్పంచులు బోయిని వీరయ్య, ప్రవీణ్ రెడ్డి, మహమ్మద్ నగర్ సర్పంచ్ రవి యాదవ్, మాజీ సర్పంచ్ బాన్సువాడ మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, రైతులు గోపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, బురిగారి వెంకన్న, అనిల్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
అతిమేల మాణిక్ ప్రభుత్వానికి డిమాండ్



**ప్రజాపక్షం/కొండాపూర్ :**కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో సుమారు 300 ఎకరాల పేద రైతుల అసైన్మెంట్ భూములను కంపెనీలకు ఇచ్చేందుకు చూస్తున్నారు. ఈ రోజు గ్రామంలో రైతులతో రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాట్లాడుతూ 20026 సంవత్సరంలో సుమారు 130 ఎకరాల భూమిని అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ యూపి ఏ ప్రభుత్వం చైర్మెన్ సోనియాగాంధీ చేతుల మీదుగా పేద రైతులకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఆ భూములకు కొత్త పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వలేదని ఆన్లైన్లో ఎక్కించలేదని అన్నారు . తరువాత ఆందోళన చేయడంతో కొంత మందికి కొత్త మందికి కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చినా తర్వాత వాటిని క్యాన్సల్ చేశారన్నారు. పేదలు రైతు సమస్యలు పరిష్కరించాలని అధికారులు చుట్టూ ఏళ్ల తరబడి తిరిగిన పరిష్కారానికి నోచుకోలేదని ఆదే భాదాబాబులు కంపనీలకు భూములు ఇవ్వాలంటే క్షణాల్లో ఇచ్చేస్తున్నారన్నారు. పాత పట్టా పాస్ పుస్తకాలు ఉన్న పోజిషన్లో ఉన్న ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే బలవంతంగా రైతుల నుండి గుంజుకోవద్దని రైతులను మెప్పించి తీసుకోవాలని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక వేళ రైతుల సిద్ధపడితే భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబా నుండి పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం సర్టిపికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మందాపూర్ రైతులకు సీపీఎం ఎర్రజెండ అండగా ఉంటుందని అన్నారు. న్యాయ కోసం రైతులందరు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మండల కార్యదర్శి కె. రాజయ్య, సభ్యులు బాబురావు ,ప్రజాసంఘాల నాయకులు సందీప్, సంజీవ్ రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారేపల్లి.. రాంపూర్ తాండా రోడ్డు

**ప్రజాపక్షం/కొండాపూర్:**కొండాపూర్ మండలం పరిధిలోని మారేపల్లి రాంపూర్ తాండా మధ్య ప్రధాన రహదారి రాళ్లు తేలి గుంతలతో ప్రమాదకరంగా మారింది. రాంపూర్ తాండా గొట్లల గుంట గ్రామాప్రజలు చెందిన ప్రజలుఈ రహదారిపై రోజు ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం అద పూర్తిగా గుంతలమయంగా మారింది. రహదారి దుస్థితి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదంగా ఉందని స్థానిలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. చిన్న పాటి వర్షం పడినా రోడ్డు మీద నీరు నిలిచి ప్రమాదాలకు దారితీస్తోంది . ప్రతి రోజు ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు ,రైతులు ,కార్మికులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు 3ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్లో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్ద శంకరంపేట్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు తో పాటు గ్రామ ప్రజలు ఉచిత కంటి శిబిరానికి హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో కంటి చూపు పరీక్షలు, కంటి నరాల పరీక్షలు, లోహిత పరీక్షలు, పిల్లలకు ప్రత్యేక వంటి పరీక్షలు, గ్లకోమా రోటీనా పరీక్షలు నిర్వహించారు. అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హెల్త్ కార్డు ద్వారా మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాదులో చికిత్సలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. డాక్టర్లచే సమగ్ర పరీక్షలు ఉద్యోగ ఆరోగ్య పరిరక్షణ పథకం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా శస్త్ర చికిత్సలు చేయబడుతాయని ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. కంటి డాక్టర్లు దిప్తి సింగ్, రమణ, నవీన్ కుమార్, వేణుగోపాల్ తో పాటు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు, గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి, కార్యదర్శి మోహన్, కోశాధికారి దశరథ్, ఎస్ నారాయణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన... ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:**కొడకండ్ల గ్రామానికి చెందిన కుక్కల యాదగిరి కుమారుడు మనీష్ (12 ), నవీన్ కుమార్ కూతురు రుషిక (13) మల్లన్న సాగర్ కెనాల్ లో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా మనీష్ 7 తరగతి చదువుతుండగా, రిషిక 8వ తరగతి జరుగుతోంది. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో కొడకండ్లలో తీవ్ర విషాదం నెలకొంది. అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు నీట మునిగి మృతి చెందడం తనను కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కుల వివక్ష లేని సమాజం నిర్మాణమే లక్ష్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయమని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నామాపూర్లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా జరిపారు. గ్రామ పంచాయతీ భవనంలో గ్రామస్తులకు కుల వివక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను గౌరవిస్తూ, గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేతమ్మ దశరథ్, ఆర్ఐ సత్తు స్వామి, హాస్టల్ వార్డెన్ మహేష్, పంచాయతీ కార్యదర్శి స్వేహ, ఉప సర్పంచ్ బాలరాజ్, తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజలు భూ సమస్యలపై ఎంఆర్ఓ కు రెండు అర్జీలు సమర్పించారు. అనంతరం తహశీల్దార్ ప్రభుదాస్ మాట్లాడుతూ భూ సమస్యల పై రెండు అర్జీలు రైతులు సమర్పించారని తెలియజేశారు. ప్రజావాణిలో భూ సమస్యలపై అర్జీలు వాటిపై రికార్డులను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తమన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఇతర అధికారులు ఉన్నారు.

## 285 మందికి వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి నివేదిలో భాగంగా స్పెషాలిటి వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారిని సాయిసౌమ్య అన్నారు. జనరల్ ఫీజిషియన్ 73మందికి, చిన్నపిల్లల వైద్యులు 30 మందికి, గైనకాలజిస్ట్ 65 మందికి, ఎముకల వైద్య నిపుణులు 22 మందికి మొత్తం 285 మందికి చికిత్స అందించడం జరిగిందన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 78 మందిని పై ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్టు డాక్టర్లు డాక్టర్ వర్ష, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ రవళి, డాక్టర్ క్రాంతికిరణ్, డాక్టర్ వంశీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుటుంబంలో విషాదం

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట :** ఉమ్మడి మద్దూరు మండలం సాలక్పూర్ గ్రామానికి చెందిన చేర్యాల్ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కామిడి జీవన్‌రెడ్డి జీవిత భాగస్వామి సతీమణి అరుణమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట, చేర్యాల, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటుగా నియోజకవర్గం సీనియర్ మరియు రాష్ట్ర స్థాయి యువ నాయకులు నాగపురి కిరణ్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి అరుణమ్మ పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, జీవన్‌రెడ్డిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.